క్లుప్తంగా

ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ వ్యతిరేకం

నవీపేట: ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీగారి భూమయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలు అధికంగా ఉన్న మూడు స్థానాలలో అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు మాదిగలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు బండారి పోశెట్టి, జీవన్, చిరంజీవి, ఫకీర, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



నవీపేట: మండలంలోని నాళేశ్వర్, తుంగిని గ్రామాలలో మంగళవారం జెడ్పీ చైర్మన్ విఠల్ రావ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఎంపీగా గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు నర్సింగ్‌రావ్, తెడ్డు పోశెట్టి, న్యాలకంటి అబ్బన్న, మగ్గారి హన్మాండ్లు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలి



మోర్తాడ్: రానున్న మూడు రోజుల్లో వర్ష సూచన ఉన్న దృష్ట్యా రైతులు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని ఏర్గట్ల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సూచించారు. ఏర్గట్ల సహకార సంఘం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రంను మంగళవారం ఆయన పరిశీలించారు. సీఈవో జక్కని శ్రీనివాస్, సెంటర్ ఇన్‌చార్జీ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పలు వార్డుల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రాజు మంగళవారం పరిశీలించారు. అలాగే గుండ్ల చెరువు వద్ద ఓపెన్ జిమ్, ఫారెస్ట్ కార్యాలయం ఆవరణలో గల నర్సరీలో పెంచుతున్న మొక్కలను, పెర్కిట్‌లోని చెక్‌పోస్టును, బస్టాండ్ ఆవరణలో చేపట్టిన డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఫుట్‌పాత్‌పై ఆక్రమించిన వీధి వ్యాపారాలను తొలగించాలని అధికారులకు ఆదేశించారు. సానిటేషన్ ఎస్సై మహేష్, పూర్ణమౌళి ఉన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని దత్తాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సేవాలాల్, జగదాంబ మాత విగ్రహాలను ప్రతిష్ఠించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉత్సవాలు జరుగుతాయని, యజ్ఞ హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

దాతకు సత్కారం



మోర్తాడ్: పాలెం ప్రాథమికోన్నత పాఠశాలకు వివిధ సౌకర్యాలు కల్పించడంతో దాత సుంకం రాజేశ్వర్‌ను మంగళవారం హెచ్‌ఎం లక్ష్మినర్సయ్య సత్కరించారు. ఉపాధ్యాయులు మాణిక్యం, రాములు, విశాల్, శ్యాంచరణ్, సాగరిక, అర్జున్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టుకు హనుమాన్ స్వాముల పాదయాత్ర

మాక్లూర్: మండలంలోని చిక్లి గ్రామంలో హన్మాన్ మాలధారులు మంగళవారం పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా వారు స్థానిక హన్మాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు వారికి ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు.



బోధన్‌లో శోభాయాత్రలో కర్రసాము ప్రదర్శిస్తున్న యువకులు



బోధన్‌లో గోమాత, భారతమాత, హనుమాన్, రాముని విగ్రహాలతో శోభాయాత్ర



ఆర్మూర్‌లో శోభాయాత్రలో పాల్గొన్న ప్రజలు

ఘనంగా హనుమాన్ జయంతి

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- శోభాయాత్రలు నిర్వహించిన యువత



బోధన్‌లో హనుమాన్ శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న యువకులు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని మండలాలు, గ్రామాల్లో గల అంజన్న ఆలయాల్లో స్వామివారిని ప్రత్యేకంగా పూలు, పండ్లతో అందంగా అలంకరించారు. పలు రకాల వంటకాలతో నైవేద్యాలను సమర్పించారు. భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు నిర్వహించారు. అనంతరం ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో హనుమాన్ చిత్రపటం, విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఆంజనేయ మాలధారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. నందిపేట్ మండలంలోని వన్నెల్ కే గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆంజనేయ స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో నూతనంగా నిర్వహించిన ఆలయంలో గణపతి, నంది, శివలింగం, నాగదేవత, ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బోధన్‌లోని ప్రధాన హనుమాన్ ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని చావిడి సమీపంలోని నడి ఊరు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు

ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు..

నవీపేట మండలంలోని పురాతన తుంగిని హనుమాన్ ఆలయంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. దైవాన్ని అడ్డం పెట్టుకుని మతం ముసుగులో ఓటర్లను మభ్యపెట్టడం సరికాదన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, పార్టీ రాష్ట్ర నాయకులు శరత్‌రెడ్డి, మండల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావ్, బాల్‌రాజ్‌గౌడ్, మాణికేశ్వర్‌రావ్, ఆలయ కమిటీ ప్రతినిధులు అశోక్ దయమా, దశరత్ ఉన్నారు. జెడ్పీ చైర్మన్ విఠల్‌రావ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రెడ్డి సైతం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి వేల్పూర్, కుకునూర్‌లోని అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుకునూర్ గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే బోధన్‌లో నిర్వహించిన శోభాయాత్రలో ఎంపీ అర్వింద్, ఆర్మూర్ శోభాయాత్రలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలూర్‌లో శోభాయాత్రలో కాషాయ జెండాతో హనుమాన్ మాలధారుడు







బోధన్‌లో శోభాయాత్రలో పాల్గొన్న ఎంపీ అర్వింద్.. తుంగినిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి.. పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు.. వేల్పూర్‌లో స్వాములతో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి.. ఆర్మూర్‌లో శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



బోధన్‌లోని నడి ఊరు హనుమాన్ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు



జలాల్పూర్ గ్రామంలో..



తుంగిని ఆలయ ఆవరణలో చిన్నారుల నాటిక ప్రదర్శన




వన్నెల్(కే) గ్రామంలో అంజన్న ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన.. ఎడపల్లి గ్రామంలో..



ముప్కాల్ మండల కేంద్రంలో..



దూదిగాంలో అన్నదాన కార్యక్రమం



ఏర్గట్లలో..



బోధన్‌లోని మారుతి మందిర్‌లో హోమం



డొంకేశ్వర్‌లోని హనుమాన్ ఆలయంలో..



రుద్రూర్ గ్రామంలో..



మోస్రా గ్రామంలో..



రెంజర్లలో..



కమ్మర్‌పల్లిలో..



రెంజల్ మండల కేంద్రంలో..



నవీపేట మండల కేంద్రంలో..



ఆర్మూర్‌లో..

సంక్షిప్తం

ఉపాధ్యాయురాలికి సన్మానం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మండలం చేపూర్ జెడ్పీ హెచ్‌ఎస్ స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయురాలు అనసూయదేవి పదవీ విరమణ సందర్భంగా మంగళవారం స్కూల్ సిబ్బంది ఆమెను సన్మానించారు. హెచ్‌ఎం చేతనకుమారి, ఉపాధ్యాయులు మాధవరెడ్డి, గంగాధర్, రఘునందన్, అశోక్, సురేందర్, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

దూపల్లి గ్రామంలో..

రెంజల్(బోధన్): మండలంలోని దూపల్లి పాఠశాల హెచ్‌ఎం ఉషారాణీ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం ఆమెకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో గణేశ్‌రావ్, నోడల్ అధికారి ఆంజనేయులు, పీఆర్టీయూ ప్రతినిధులు సోమలింగంగౌడ్, సాయరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మీ, సాయన్న, రాజేశ్వర్, పరమేశ్వర్, కృష్ణమూర్తి, ప్రభాకర్, జగదీశ్, లక్ష్మీదేవమ్మ, శ్రీధర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అభినందన



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శంకర్‌గౌడ్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైనా విద్యార్థులను ఆయన అభినందించారు.

రాష్ట్రస్థాయి సెమినార్‌కు ఎంపిక



ఆర్మూర్‌టౌన్/వేల్పూర్: వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పఠాని సురేందర్ ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో జరిగే సైన్స్ సెమినార్‌కు ఎంపికైనట్లు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. సురేందర్ ఆర్మూర్ మండలంలోని చేపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈనెల 26న జరిగే సెమినార్‌లో ఆయన 'సైన్స్ ఎడ్యుకేషన్ రైసింగ్ భారత్' అనే అంశంపై 'పాఠశాల ఆవిష్కరణలకు కేంద్ర బిందువు' అనే ఉప అంశంపై పేపర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం చేతనకుమారి, టీచర్లు ఆయనను అభినంధించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

సిరికొండ: మండలంలోని తూంపల్లి మాజీ సర్పంచ్ శివతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతి, ప్రకాష్‌లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

సమాచారం..

నేటి నుంచి పాలిసెట్ శిక్షణ తరగతులు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నుంచి ఉచితంగా పాలిసెట్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ప్రతిరోజు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. పాలిసెట్ కోసం ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9553692920, 8121314733ను సంప్రదించాలని తెలిపారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	హ్యాపీడేస్ – 01.30 పారిజాతపర్వం – 4.50, లవ్ యూ శంకర్ – 7.45, మార్కెట్ మహాలక్ష్మి – 10.25
స్క్రీన్-2 –	టిల్లు స్క్వేర్ (తెలుగు) – 12.00, 3.00, 06.00, 9.00
స్క్రీన్-3 –	ది ఫ్యామిలీ స్టార్ –12.10, 6.40 గీతాంజలి మళ్లీ వచ్చింది – 3.25, టినెంట్ (తెలుగు)– 10.05
స్క్రీన్-4 –	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)– 12.45, 3.45, 6.45, 9.54

విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల అందజేత

మోర్తాడ్/కమ్మర్‌పల్లి: మోర్తాడ్ మండలం పాలెం ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులను హెచ్‌ఎం వేణుగోపాల్‌రావు, ఉపాధ్యాయులు అందజేశారు. అలాగే పాఠశాల చివరి రోజున తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఏర్గట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రొగ్రెస్ రిపోర్టులను హెచ్‌ఎం బాలయ్య పంపిణీ చేశారు. కమ్మర్‌పల్లిలోని శ్రీవిద్యాసాయి హైస్కూల్, అమీర్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు. కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, ఉపాధ్యాయులు నేళ్ల శ్రీనివాస్, విలాస్, మానస తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్లలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



కమ్మర్‌పల్లిలో..

రసవత్తరంగా కుస్తీ పోటీలు



రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో మంగళవారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది హన్మాన్ జయంతి సందర్భంగా కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. కుస్తీ పోటీలో వివిధ ప్రాంతాల నుంచి కుస్తీ వీరులు తరలివచ్చారు. విజేతలకు నగదు బహుమతి అందజేశారు. వీడీసీ ప్రతినిధులు శానం పోశెట్టి, కమ్మరి రవి, పట్టెపు రాములు, ఎంజీఆర్, ఆత్మూరి మహేష్, తాహెర్, హన్మాండ్లు, నర్సయ్య పాల్గొన్నారు. అలాగే కోటగిరి మండల కేంద్రంతో పాటు, పోతంగల్ మండలం కొల్లూర్ గ్రామంలో కుస్తీ పోటీలు ఏర్పాటు చేశారు. పోటీలకు సమీప గ్రామాల నుంచి కుస్తీ వీరులు తరలివచ్చారు. గెలుపు కోసం హోరాహోరీగా తలపడ్డారు. కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.